క్లుప్తంగా

బీజేపీ పట్టణ కమిటీ ఎన్నిక

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గంలోని సంఘటన సంరచనా పర్వ్‌లో భాగంగా బీజేపీ జిల్లా ప్రభారి ఉప్పరి రమేశ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి సూచనతో స్థానిక పట్టణ కమిటీని పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ శనివారం ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులుగా కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, ఉపాధ్యక్షులుగా ఠాకూర్ విజయ్‌సింగ్, కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్రబాబు, వరంగంటి రాజ్‌కుమార్, కార్యదర్శులుగా చేను నరేశ్, సామల ప్రవీణ్‌కుమార్, మాసు శివకుమార్, పులిపాక అశోక్, కోశాధికారిగా తొటం నిశాంత్‌లను నియమించారు.

మండల కార్యవర్గం..

దుగ్గొండి : బీజేపీ మండల కార్యవర్గాన్ని మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్ శనివారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా పొగాకు విఘ్నేశ్, మాదం కల్పన, యాదగిరి నవీన్, సకినాల నరేశ్, ప్రధాన కార్యదర్శులుగా చిరంజీవి, కొండపాక మధు, కార్యదర్శులుగా దూలం సుధ, కడివెండి లింగాచారి, కొత్తూరి ప్రభాకర్, ఇజ్జగిరి వేణుమాధవ్, కోశాధికారిగా జంగం కావ్య, సభ్యులుగా బూర్ల రమేశ్, కొక్కెర్ల నాగరాజు, కందకట్ల శ్రీనివాస్, వాడికారి రాజేశ్వర్, గీసపాక చిరంజీవి, అల్లాపురం రవి, పొన్నం వినయ్, గోపతి రాజు, వాడికారి రాజేశ్, కుక్కముడి రమణ, గుండెబోయిన రాజబాబు, శ్రీరామోజు గురుమూర్తి, ఈర సందీప్, జంపాల అఖిల్, బండారి రాజ్‌కుమార్, ఈర్ల రాజు, గొర్రె నర్సింహరాములు, వాసం శంకర్, హింగే రాజేందర్, అనగోని క్రాంతి, తిమ్మాపురం శ్రీను ఎన్నికయ్యారు. కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అభినందించారు.

మున్నూరుకాపు సంఘం..



గై రాజు   సుమన్

దుగ్గొండి : మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గై రాజు, ప్రధాన కార్యదర్శిగా కూస సుమన్, ఉపాధ్యక్షుడిగా శంకేసి మణి, కోశాధికారిగా బట్టు బక్కయ్య, సభ్యులుగా తొగరు ప్రవీణ్, తొగరు రవి, శంకేసి స్వామి, కామిశెట్టి రవి, బట్టు నాగరాజు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కుల పెద్దలు తొగరు వెంకటేశ్వర్లు, కూస రమేశ్, కామిశెట్టి ప్రశాంత్, శంకేసి రమేశ్, కొమ్మ లక్ష్మయ్య, సాంబరాజు భిక్షపతి, రాములు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



నర్సంపేట రూరల్ : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సీఐ రఘును ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌ఎఫ్, డీబీడీపీఎస్ నాయకులు శనివారం సన్మానించారు. శాలువా కప్పి పూలబొకే అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కల్లెపల్లి ప్రణయ్‌దీప్, తడుగుల విజయ్, మునిగె యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దీక్షాధారులకు అన్నదానం

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ దీక్షాధారులకు స్థానికుడైన ఫయాజ్ శనివారం అన్నదానం చేశారు. ఫయాజ్ స్వయంగా దీక్షాధారులకు భోజనం వడ్డించి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. కార్యక్రమంలో హనుమాన్ దీక్షాధారులు మురారికర్ సాయిరాం, వెంకటరమణ, అభినవ్, గౌతమ్, రాజు, హరీశ్, ప్రశాంత్, జోగుల రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

నర్సంపేట/ఖానాపురం : చెన్నారావుపేట, ఖానాపురం మండలాల్లోని మోడల్ స్కూళ్లలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయా స్కూళ్ల ప్రిన్సిపాళ్లు జ్యోతి, పెరక సునీత శనివారం వేర్వేరు ప్రకటనల్లో కోరారు. ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఇంగ్లిష్ మీడియంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో 40 మందికి చొప్పున ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

పరామర్శ

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన చిర్ర కొమురయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి శనివారం పరామర్శించారు. తొలుత కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యంతోపాటు ఆయిల్ క్యాన్, సరుకులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, తాళ్లపెల్లి సంతోశ్ గౌడ్, గబ్బెట కొమురయ్య, గబ్బెట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, రాము, యూసుఫ్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులెన్నడో..?

- కోతకు గురై రెండేళ్లు
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్


వట్టి వాగు సమీపంలోని కోతకు గురైన సూరిపల్లి క్రాస్ రోడ్డు

నెక్కొండ : నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే మండలంలోని పలు రోడ్లు అధిక వర్షాల కారణంగా రెండేళ్ల క్రితం కోతకు గురయ్యాయి. అధిక వర్షంతో వట్టివాగు ఉధృతితో రోడ్లు ప్రమాద స్థాయిలో కోతకు గురై భారీ సైజులో గుంతలు ఏర్పడ్డాయి. మండలంలోని నెక్కొండ-చంద్రుగొండ రోడ్డు, వట్టివాగు సమీపంలోని పెట్రోల్ బంకుల వద్ద, సూరిపల్లి రోడ్డు అధిక మొత్తంలో కోతకు గురయ్యాయి. సదరు రోడ్లపై నెక్కొండ నుంచి వివిధ గ్రామాల ప్రజలు నర్సంపేట, గూడూరు, వరంగల్‌కు నిత్యం రాకపోకలు సాగించడం పరిపాటి. అవే రోడ్లపై రాకపోకలు సాగిస్తున్న సందర్భాల్లో ఉన్నతాధికారులు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రివేళల్లో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉండడంతో జనం బెంబేలెత్తుతున్నారు. ఎవరికీ ప్రాణాపాయం సంభవించకముందే రోడ్లుకు మరమ్మతులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద వర్షకాలంలో వరద కోతకు గురైన రోడ్లను ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి సందర్శించి ప్రత్యక్షంగా పరిశీలించారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని దెబ్బతిన్న రోడ్లను మరమ్మతుల కోసం హైబ్రిడ్ వార్షిక నిర్వహణ కింద పనులు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. అయినా ఇప్పటివరకు అధికారులు కలెక్టర్ ఆదేశాలను పట్టించుకున్న దాఖలాల్లేవు. కలెక్టర్ ఆదేశాల బేఖాతరు చేస్తున్నారన్న విమర్శలున్నాయి. ఇకనైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి వేసవి ముగిసేలోగా కోతకు గురైన అన్ని రోడ్లకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.


రోడ్డును పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద (ఫైల్)

మరమ్మతులపై నిర్లక్ష్యం



రెండేళ్ల క్రితం వట్టి వాగు ఉధృతితో ప్రధాన రోడ్లు కోతకు గురయ్యాయి. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ప్రయాణికులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. అయినా మరమ్మతులపై అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. రాత్రివేళల్లో ప్రయాణించాలంటే జనం భయంతో వణుకుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వర్షాకాలంలోపే మరమ్మతులు పూర్తి చేయాలి.

– పూజారి శ్రీనివాస్, గ్రామస్తుడు, సూరిపల్లి

విమర్శలను తిప్పికొట్టాలి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కావ్య

హసన్‌పర్తి : కాంగ్రెస్ ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య సూచించారు. సోషల్ మీడియా వేదికగా ధీటైన సమాధానం చెప్పాలని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్ని నగరంలోని సీఎస్‌ఆర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి – సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయడం వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే కార్యకర్తలు మరింతగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు బాధ్యత తనదేనన్నారు. అయితే, కార్యకర్తలు ఏకగ్రీవ తీర్మానం చేసి అభ్యర్థిని సూచించాలని కోరారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కొత్త, పాత అనే తేడా లేకుండా అందరికీ సముచితమైన స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జిల్లా పీసీసీ పరిశీలకులు అమీర్ అలీఖాన్, రవిచంద్ర, పీసీసీ పరిశీలకులు కోటంరెడ్డి వినయ్‌రెడ్డి, మక్బూల్, కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పీసీసీ సభ్యుడు వరద రాజేశ్వర్‌రావు, నమిండ్ల శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దిలీప్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు వీసం సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర


నల్లబెల్లి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న భాగ్యలక్ష్మి

- సొసైటీ చైర్మన్ పైడి

దుగ్గొండి : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తోందని సొసైటీ చైర్మన్ బట్టు పైడి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దంజ్యానాయక్ తెలిపారు. మండలంలోని దేశాయిపల్లి, బొబ్బరోనిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలను శనివారం వారు వేర్వేరుగా ప్రారంభించి మాట్లాడారు. రైతులకు లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రాజ్‌కుమార్, సొసైటీ డైరెక్టర్ చల్ల పైడయ్య, ఎర్ర ఆదిరెడ్డి, సీసీ అనుముల పద్మ, ఉత్తరేణి రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని శనిగరంలో ఏపీఎం సునీతతో కలిసి స్థానిక మదర్ తెరిస్సా మండల సమాఖ్య అధ్యక్షురాలు ఊటుకూరి భాగ్యలక్ష్మి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే ముచ్చింపుల, రంగాపురం, నందిగామ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డితో కలిసి ఏపీఎం సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి, తిరుపతిరెడ్డి, సునీత మాట్లాడారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాల ద్వారా మెరుగైన సేవలను అందించాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇస్తారి శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేశ్, నాయకులు జిల్లా మునేందర్, డ్యాగల కృష్ణ, జెట్టి రామ్మూర్తి, వైనాల పవన్, పోగుల కుమారస్వామి, బత్తిని మహేశ్, ములుక రాజేశ్, వెంగలదాస్ రమేశ్, జంగిలి మోహన్, అర్షం యాకయ్య, భిక్షపతి, మాసంపల్లి అఖిల్, రవీందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.


దుగ్గొండి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పైడి

డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

వర్ధన్నపేట : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం అయ్యిందని స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి పోషయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దోస్త్ 2025–26 నోటిఫికేషన్ ఈనెల 2న వెలువడిందని పేర్కొన్నారు. మొదటి దశలో 3 నుంచి 21వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ ఉంటుందని తెలిపారు. అలాగే ఈనెల 10 నుంచి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవచ్చని వివరించారు. మండలానికి చెందిన ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు దోస్త్ ద్వారా కళాశాలలో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. దోస్త్ సేవలకు సంబంధించి సందేహాలుంటే సెల్ నంబర్ 8106056196లో సంప్రదించాలని సూచించారు.

రేపటి నుంచి శిక్షణ శిబిరం

పర్వతగిరి : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో రేపటి (సోమవారం) నుంచి ఈనెల 19 వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు పాక రమేశ్‌బాబు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, ఇతర పాఠశాలలో చదువుతూ ఐదో తరగతి పూర్తి చేసుకుని 6వ, 9వ తరగతి పూర్తి చేసుకుని పదో తరగతికి వెళ్లనున్న విద్యార్థులందరూ అర్హులని చెప్పారు. శిబిరంలో విద్యార్థులకు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు ఆటలు, పాటలు, యోగా, స్పోకెన్ ఇంగ్లిష్, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, జీవన నైపుణ్యాలపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు స్నాక్స్ (అల్పాహారం) సైతం అందిస్తామన్నారు. విద్యార్థులు వారికి నచ్చిన రంగంలో శిక్షణ తీసుకోవాలని సూచించారు. స్కూల్‌లో ఈనెల 4న వివరాలతో అప్లికేషన్ పూర్తి చేసి ఇవ్వాలని కోరారు.

'సొసైటీ సొమ్ము రికవరీ చేయాలి'

పర్వతగిరి : మండలంలోని చౌటపల్లి సొసైటీలో అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయిన క్రమంలో బాధ్యుల నుంచి రికవరీ చేయాలని రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం క్రమంలో అధికారులు విచారణ చేసి రూ.1,44,866 మేరకు అవకతవకలు జరిగినట్లు నివేదికలో వెల్లడించారు. అలాగే సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గం, సెక్రటరీ బాధ్యులని గత నెల 22న జరిగిన ఎంక్వైరీ సందర్భంగా రిపోర్టులో అధికారులు పేర్కొన్న క్రమంలో విషయం బహిర్గతం కావడంలో జాప్యం జరగడంలో ఆంతర్యం ఏంటని స్థానికులు చర్చించుకుంటున్నారు.

'జనగణన, కులగణన నిర్ణయం చరిత్రాత్మకం'

నర్సంపేట : దేశవ్యాప్తంగా జనగణనతోపాటు కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రి మండలి తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తద్వారా దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ మాత్రం తమదే విజయం.. అంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. సుమారు 60 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కుల, జనగణనలో భారతీయులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

ప్రజాస్వామ్య పరిరక్షణే పాదయాత్ర ధ్యేయం

- పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జ్ఞానేశ్వర్


నినాదాలు చేస్తున్న జ్ఞానేశ్వర్, నాయకులు

రాయపర్తి : దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ అధిష్టానం 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పాదయాత్ర చేపట్టిందని ఆ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొర్రా జ్ఞానేశ్వర్ తెలిపారు. మండలంలోని గణేశ్‌కుంటతండా, మహబూబ్‌నగర్, రాగన్నగూడెం, పెర్కవేడు గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు జ్ఞానేశ్వర్ హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ సవరణ పేరుతో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందని తెలిపారు. పాదయాత్ర ద్వారా నాయకులు, కార్యకర్తలు ప్రజలను కలిసి అవగాహన కల్పిస్తూ చైతన్యవంతం చేస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ రైతులకు ప్రోత్సాహకాలు

- ఉద్యాన శాఖ డివిజన్ అధికారి తిరుపతి


రైతులకు అవగాహన కల్పిస్తున్న తిరుపతి

సంగెం : ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని ఉద్యాన శాఖ వరంగల్ డివిజన్ అధికారి తిరుపతి తెలిపారు. మండలంలోని వెంకటాపూర్‌లోని పోశాల చంద్రశేఖర్ వ్యవసాయ క్షేత్రంలో సాగు చేసిన ఆయిల్ పాం తోటలో రైతులకు శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు తిరుపతి హాజరై మాట్లాడారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని చెప్పారు. మెట్రిక్ టన్నుకు ధర రూ.20 వేలు ఉందన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. మండలంలో ఆయిల్ పామ్ పంట చేతికొచ్చే సమయం ఆసన్నమైందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఆయిల్ పరిశ్రమ నెలకొల్పేందుకు వ్యాపారస్తులు సిద్ధమవుతున్నారని చెప్పారు. ఆయిల్ పామ్ తోటల పెంపకంలో నీటి యాజమాన్య పద్ధతులు, డ్రిప్ ద్వారా ఎరువులు అందించే విధానాన్ని, డ్రిప్ పరికరాలు, సాండ్ ఫిల్టర్, స్క్రీన్ ఫిల్టర్లను శుభ్రపర్చే విధానాలను రైతులకు వివరించారు. వేసవి కాలంలో సకాలంలో లిటరల్ పైపులను యాసిడ్‌తో శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, డ్రిప్ ఫీల్డ్ ఆఫీసర్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతో విద్యుత్ ప్రమాదాల నివారణ


విద్యుత్ భద్రతా వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఈలు, సిబ్బంది

- డీఈలు భిక్షపతి, ఆనందం

వర్ధన్నపేట : జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించొచ్చని విద్యుత్ శాఖ డీఈలు భిక్షపతి, ఆనందం తెలిపారు. విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల ఆ శాఖ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశానికి డీఈలు భిక్షపతి, ఆనందం ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు అధికారులకు, సిబ్బందికి సమాచారం వినియోగదారులు సమాచారం అందిస్తే సత్వరమే పరిష్కారమవుతాయని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ఎక్కడ విద్యుత్ సమస్యలు తలెత్తినా సకాలంలో స్పందిస్తూ ప్రమాదాల నివారణలో చొరవ చూపాలని సూచించారు. ప్రజలు సొంతంగా విద్యుత్ మరమ్మతులు చేపట్టకుండా అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం విద్యుత్ సిబ్బందికి హెల్మెట్లు, ఎర్త్ రోడ్లు, సేఫ్టీ బెల్టులు అందజేశారు. తొలుత విద్యుత్ భద్రత వారోత్సవాలపై చైతన్యవంతం చేసేలా సమాచారంతో ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడీఈ నటరాజ్, ఏఈ తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతే లక్ష్యంగా శిక్షణ

- ఎంఈఓ సారయ్య


మాట్లాడుతున్న ఎంఈఓ సారయ్య

నర్సంపేట : విద్యార్థుల ఉన్నతే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక (జేవీవీ) సైన్స్‌కు సంబంధించిన అనేక అంశాల్లో సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తోందని ఎంఈఓ కొర్ర సారయ్య తెలిపారు. జేవీవీ జిల్లా అధ్యక్షుడు మోతె ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన పట్టణంలోని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ సమ్మర్ క్యాంపును ఎంఈఓ సారయ్య శనివారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో నిగూఢంగా దాగి ఉన్న జిజ్ఞాసను వెలికితీసి అహ్లాద భరిత వాతావరణంలో వివిధ కళలను అందించడానికి వేదిక నిత్యం కృషి చేస్తోందనానరు. మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మోహన్‌రావు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థుల సమయం వృథా కాకుండా ఆటపాటలతో కూడిన శాస్త్రీయ విజ్ఞానాన్ని, ఇతర కళారూపాలను అందించడం అభినందనీయమని తెలిపారు. వేదిక జనరల్ సెక్రటరీ గుగులోతు సుధాకర్ రోజు వారి షెడ్యూల్ ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడు పెండెం భాస్కర్ మాట్లాడుతూ పట్టణానికి చెందిన మూడు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ తరగతులు కొనసాగుతాయని తెలిపారు. తరగతులను వినియోగించుకోవాలని కోరారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఈసంపెల్లి బాబు

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాబు


నర్సంపేట : ఈనెల 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు కోరారు. తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలోని కార్యాలయంలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాలోతు సాగర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సన్నాహక సమావేశానికి బాబు హాజరై మాట్లాడారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తీసుకొచ్చిందని ఆందోళన వెలిబుచ్చారు. అందుకు అనుగుణంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు, హక్కులను రక్షించుకునేందుకు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో వ్యకాస జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, నాయకులు హన్మకొండ శ్రీధర్, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

'చెరువు మట్టి అక్రమ తరలింపు'


వినతిప్రతం ఇస్తున్న రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్

సంగెం : మండలంలోని పల్లారుగూడ ఊర చెరువు మట్టిని అక్రమ తరలిస్తున్న విషయమై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ రవీందర్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలతో చెరువులో పల్లారుగూడ ఫీల్డ్ అసిస్టెంట్ దేవాసింగ్ మట్టి తీయిస్తుండగా, సదరు మట్టిని వంజరపల్లికి చెందని మోర్తాల విరాట్‌కుమార్ ఇంటి నిర్మాణానికి తరలిస్తున్నారని చెప్పారు. విరాట్‌కుమార్ వద్ద దేవాసింగ్ డబ్బు తీసుకుని మట్టి తరలింపునకు సహకరిస్తున్నాడని అనుమానం వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ తీరుపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుని పూడికమట్టి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

భజన మండలికి ప్రథమ బహుమతి



ఖానాపురం : ముచ్చింతల్‌లోని త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ఈనెల 2న నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి భజన పోటీల్లో మండలంలోని బుధరావుపేటకు చెందిన భూనీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ భజన మండలికి ప్రథమ బహుమతి లభించింది. దీంతో వారికి నిర్వాహకులు రూ.10 వేల నగదు పురస్కారంతోపాటు ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. భజన మండలి సభ్యులను గ్రామస్తులు శనివారం అభినందించారు. కార్యక్రమంలో భజన మండలి బాధ్యులు పిచ్చిరెడ్డి, రాఘవాచారి, రమేశ్, మంజుల, గంగా భవాని, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875   9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. రాజు యాదవ్ (S.R) : 9502950309 (వర్ధన్నపేట)
కె. రమేష్ (S.R) : 9441304664 (నర్సంపేట)
పి.చంద్రశేఖర్ (A.C.O) : 9963646944